జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 20 ఆగస్టు 2025 పేజీలు : 10



2 లో..

## ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాల్సిన అవసరం ఉంది

### ప్రతి ఒక్కరూ వ్యక్తిగత
# పరిశుభ్రతను పాటించాలి

2 లో..

వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏ ఆర్ నగర్ లో పర్యటించారు.

**వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చు**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





### అవసరమున్న చోటే
# యూరియా ఇవ్వాలి
## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

నల్గొండ ఆగస్టు 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):

అవసరమున్నచోటనే యూరియాను ఇవ్వాలని, అనవసరమైన చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంపు చేయవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అధికారులను ఆదేశించారు. ఎవరైనా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడినట్లయితే కఠిన చర్యలు మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాన్ని, గోదామును ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు అమ్మిన యూరియా, ఇతర ఎరువుల వివరాలను, స్టాక్ రిజిస్టర్, ఆన్లైన్ లో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ ...మిగతా 2లో



5 లో..

## ఖబర్దార్ రాజగోపాల్ రెడ్డి చంచాల్లారా..!

కాంగ్రెస్ ను నిలబెట్టిన చలమల్ల కృష్ణారెడ్డిని విమర్శించే స్థాయి మీకుందా..!

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలి

**ఉత్సవాల నిర్వహణ విషయమై ఆర్డీవోలు డిఎస్పీలతో స్థానికంగాసమావేశాలు నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

12 లో..




10 లో..



## బుద్ధవనం సందర్శించిన ఉత్తరప్రదేశ్ టూరిజం ప్రతినిధులు

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

### వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ ఆగస్టు 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏ ఆర్ నగర్ లో పర్యటించారు. గత సంవత్సరం ఇక్కడి నుండి ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం పరిస్థితులను పరిశీలించేందుకు ఆమె ఏ ఆర్ నగర్ లో పర్యటించారు.అయితే ఈ సంవత్సరం ఏ ఆర్ నగర్ నుండి ఇలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదు. వార్డు లో పరిసరాలతో పాటు, మురికి కాలువలు, ఇండ్లను జిల్లా కలెక్టర్ తిరిగి పరిశీలించారు. ప్రజలు పాటిస్తున్న వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను గమనించారు. వార్డు లో ఓపెన్ డ్రైనేజ్ సిస్టం ఉండడం, పరిశుభ్రత లోపించడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే ఓపెన్ డ్రైనేజీ సిస్టం మూసి వేయాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వాటికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. మనుషులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి వ్యాధులు రావని చెప్పారు. వార్డులో నిర్వహిస్తున్న జ్వర సర్వే సందర్భంగా మలేరియా సిబ్బందితో మాట్లాడారు. ఇప్పటివరకు నమోదైన జ్వర కేసులు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వచ్చారా.....? రక్తం నమూనాలు తీసుకున్నారా.....? అని ఇంటి యజమానుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు, అంటువ్యాధుల వంటివి రాకుండా తాగునీటిని కాచి చల్లార్చి వడపోసి తాగాలని, తాజా ఆహారాన్ని తినాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆమె వార్డు ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉన్న మందులు, నమోదైన హై రిస్క్ కేసులు, ప్రసవ కేసుల నమోదు, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీల ఈ డి డి కేసులు, క్యాలెండర్ ప్రకారం చికిత్స అందిస్తున్నది లేనిది పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. లైన్ వాడ వార్డులో జనాభా ఎక్కువగా ఉన్నందున ఇక్కడ మరో పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అవసరం ఉంటుందని, అందువల్ల ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఇంతియాజ్, మలేరియా సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాల్సిన అవసరం ఉంది

### అందరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలి

### జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్



**నల్గొండ ఆగస్టు 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మానవాళికి మేలు చేసే మొక్కలను విరివిగా పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ ఆవరణలో సామాజిక కార్యకర్త సురేష్ గుప్తాతో కలిసి మొక్కలు నాటారు. ఇటీవలి కాలంలో మొక్కలను నాటకపోవడం, అడవులను నాశనం చేయడం తదితర కారణాల వల్ల వాతావరణ అసమతుల్యం ఏర్పడుతుందని, ఇది భవిష్యత్తులో వాతావరణ సమతుల్యానికి అడ్డంకిగా మారుతుందని, ఈ విషయాన్ని అందరూ గుర్తించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్ డి ఓ కార్యాలయంలో మొక్కలు నాటడం, ప్రత్యేకించి కార్యాలయ ఆవరణ మొత్తం మొక్కలు నాటేందుకు పూనుకోవడం పట్ల ఆయన ఆర్ డి ఓ అశోక్ రెడ్డిని అభినందించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఇలాగే అందరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని అన్నారు. ఆర్డిఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ తమ కార్యాలయంలో మొక్కల పెంపకం తో పాటు, వాన నీటి సంరక్షణకు నీటి నిలువ కట్టడాలను ప్రోత్సహిస్తున్నామని, ఇందులో భాగంగా సోక్ ఫిట్ ను తవ్వడం జరిగిందని, దీనివల్ల వాననీరు భూమిలో ఇంకిపోయి భూగర్భ జలాలు పెరిగేందుకు ఆస్కారం ఉందని, కార్యాలయ ఆవరణ మొత్తం పూలు, పండ్లను ఇచ్చే మొక్కలని నాటేందుకు నిశ్చయించడం జరిగిందని, దీని వలన చుట్టుపక్కల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు. సామాజిక కార్యకర్త సురేష్ గుప్త తదితరులు ఉన్నారు.

# అవసరమున్న చోటే యూరియా ఇవ్వాలి

### ఎరువుల దుకాణాన్ని, గోదామును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### వ్యవసాయ అధికారులు రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలి

### ఎవరైనా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడినట్లయితే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలని, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అధికారులు తహసిల్దారు కలిసి పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే యూరియాను కేటాయించాలని, అవసరం లేని చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంప్ చేయవద్దని చెప్పారు. ఎవరైనా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం



నిర్దేశించిన ధరలకే యూరియాను అమ్మాలని చెప్పారు. యూరియా, ఇతర ఎరువుల సక్రమ సరఫరాకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తనిఖీలు చేయాలని ,అలాగే వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియా దుర్వినియోగం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర యూరియా వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి

### ఎంపీడీవో ఆవుల రాములు

**రామన్నపేట,ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఆవుల రాములు తెలిపారు. మంగళవారం నాడు మండలంలోని సిరిపురం, సర్నెనిగూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, సుధ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# షీ టీమ్ బృందాలతో మహిళలకు రక్షణ

**కోదాడ టౌన్, ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి):**



సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో, కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ అధికారి మల్లేష్, ఎస్ ఐ సూచనలతో కోదాడ పట్టణంలో గల పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కోదాడ షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ కవిత మాట్లాడుతూ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రస్తుతం సమాజంలో ఉన్న పరిస్థితుల గురించి, బెట్టింగ్ యాప్ లు, ఆన్లైన్ గేమింగ్ యాప్ ల మాయలో పడి తమ భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని సూచించడం జరిగింది. లోన్ యాప్ ల ఉచ్చు లో పడి తమ ప్రాణాలు తీసుకో వద్దని కోరినారు. యువత గంజాయి మత్తులో పడి, దానికి బానిస అయి తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని తెలియజేశారు. మేసేజ్ ల రూపంలో గాని, అసభ్యకరమైన పదజాలంతో దూషించడం గానీ, ఫోన్ లు చేసి గాని, మహిళల ఆత్మ గౌరవానికి ఇబ్బంది కలిగించే ఎటువంటి చర్యలకు పాల్పడిన కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించడం జరిగింది. షి టీమ్ గురించి, సైబర్ నేరాల గురించి, షి టీమ్ ను సంప్రదించడం ఎలా అనే విషయం గురించి, అత్యవసర సమయాల్లో చేయవలసిన 100 డయల్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి .మార్కండేయ , ఉపాధ్యాయులు బడుగుల సైదులు , ఉపాధ్యాయురాలు పద్మావతి, షి టీమ్ మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కానిస్టేబుల్ నాగేంద్ర బాబు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతుల ఇబ్బందులు

## -జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగ

**మునగాల ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):-**



సూర్యాపేట జిల్లాలో వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నా, యూరియా కొరతతో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు పోనుగోటి రంగా విమర్శించారు.మంగళవారం మునగాల మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. సొసైటీల్లో ఒక బస్తా యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, డీలర్లు యూరియా పై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే అధికారులు సొసైటీల్లో రైతులకు సరిపడా యూరియాను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : డాక్టర్ చంద్రశేఖర్.

**నడిగూడెం ,ఆగస్టు 19 ,ప్రజా జ్యోతి:**

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో పరిసరాలను,తరగతి గదులను,వంటశాలను పరిశీలించారు.సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశీలభంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ ఏమైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేయించుకొని తగిన మందులు వాడాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రత, ఆహార భద్రతపై నాణ్యత ప్రమాణాలు



పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహరి,ఎంపీడీవో మల్సూర్ నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ వాణి,ఎంపీఓ విజయకుమారి, పంచాయతీ కార్యదర్శి ఉమరాణి,నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఎయన్ఎం సుజాత, ఆశాలు సైదమ్మ,సునిత, హైమావతి,స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి పాల్గొన్నారు.



# మహాత్మాగాంధీ విగ్రహం ధ్వసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## - ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచినీళ్ల మహేందర్

**నాగారం ఆగస్టు 19 ప్రజా జ్యోతి.**



దెబ్బకు దెబ్బ పరిష్కారం కాదని,ఒక చెంప మీద కొడితే ఇంకొక చెంప చూపించాలని శాంతి యుత మార్గం లో బ్రిటిష్ వారిని దేశం నుండి వెళ్లగొట్టిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని,అలాంటి మహనీయుడు విగ్రహం ధ్వసం చేయడం సరైన మార్గం కాదని నాగారం మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచినీళ్ల మహేందర్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి లో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ను కొంత మంది సంఘ విద్రోహ శక్తులు ధ్వంసం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ప్రపంచం మొత్తం కీర్తిస్తున్న మహనీయుడు మహాత్మా గాంధీ అని, విగ్రహం ధ్వంసం చేసిన వారిని గుర్తించి, చట్టపరం గా చర్యలు తీసుకొని, ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

# ఈనెల 22న, వైటిపిఎస్ వద్ద ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ

**మిర్యాలగూడ, ఆగస్టు 19,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు వద్ద ఈనెల 22న భూ నిర్వాసితులకు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు కలిగిన వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) మంగళవారం తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ముఖ్యంగా ఇల్లు పొలాలు కోల్పోయి పూర్తిగా గ్రామాలు ఖాళీ అయిన మోదులకుంట, కపుర తండ గ్రామాలకు చెందిన నిర్వాసితులకు ఇప్పటికే 112 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. వీర్లా పాలెం,తాళ్ల వీరప్పగూడెం, సాత్ తండ, నరసాపురం, తదితర గ్రామాలకు చెందిన మరో 262 కుటుంబాలకు, పోడు భూముల పట్టా ( ఆర్ ఓ ఎఫ్ ఆర్ )లు కలిగిన 120 కుటుంబాలకు చెందిన వారికి అర్హత మేరకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈనెల 15 ని



పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలవల్ల పంపిణీ వారం రోజులు వెనుకబడిందన్నారు. పేదల సంక్షేమం కోసం ఇచ్చిన మాట నిలుపుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని మరోసారి రుజువు చేస్తున్నామన్నారు.

# రైతు అవగాహన సదస్సు

**వలిగొండ ఆగస్టు 19 ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని నాతాళ్ల గూడెం గ్రామంలో బాయార్ క్రాప్ సైన్స్ యాదాద్రి భువనగిరి జిల్లా సేల్స్ ఆఫీసర్ నవీన్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సేల్స్ ఆఫీసర్ నవీన్ మాట్లాడుతూ వరిలో వచ్చే మోగి పురుగు నివారణకు సంబంధించి బికోట గుళికలు మోటే నరసింహ పొలంలో రైతు డెమో రూపంలో నాటువేసిన 15 రోజులకు వాడగా మంగళవారం నాటికి 25 రోజులు అయింది.వరి పైరు చాలా అద్భుతంగా అత్యధికమైన పిలుకలు 25 రోజుల్లో రావడం జరిగిందన్నారు. దీంతోపాటు మోగి పురుగు నివారణకు కూడా అద్భుతంగా పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్స్ మాటూరి శివకుమార్, మైలారం శివ ప్రసాద్,రమావత్ విష్ణువర్ధన్, బాయార్ క్రాప్ సైన్స్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు అసిస్మెంట్ శిబిరం ఏర్పాటు

**మిర్యాలగూడ, ఆగస్టు 19,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ పట్టణంలో భవిత కేంద్రంలో మంగళవారం వివిధ రకాల వైకల్యాలు కలిగిన 18 సంవత్సరాలలోపు బాల,బాలికలకు సహాయ ఉపకరణాలు అందించేందుకు డివిజన్ స్థాయి అసిస్మెంట్ శిబిరం నిర్వహించడం జరిగింది. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి డాక్టర్లు పరీక్షలు నిర్వహించారు. వారికి అవసరమైన సహాయ ఉపకరణాల కొరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వ్యాప్తంగా 74 మంది వివిధ వైకల్యాలు కలిగిన పిల్లలు,వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కత్తుల రవీందర్, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంఈఓ లావూరి బాలు నాయక్, పాల్గొన్నారు.

## సి పి ఎస్ రద్దు కోసం మహాధర్న పోస్టర్ ఆవిష్కరణ




**అనంతగిరి, ఆగస్టు 18 ప్రజాజ్యోతి :**

హైదరాబాదు నందు సి పి ఎస్ రద్దు కోసం సెప్టెంబర్1 వ తేదీన పి ఆర్ టి యు టిఎస్ చేపట్టిన మహాధర్నా పోస్టర్ ను ఎం ఆర్ సి అనంతగిరి నందు పి ఆర్ టి యు టిఎస్ అనంతగిరి మండల శాఖ పక్షాన ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ టి యు టిఎస్ సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య మాట్లాడుతూ సి పి ఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని,హైదరాబాద్ వద్ద తలపెట్టిన మహాధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నా కార్యక్రమం విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టిఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు మహమ్మద్ జహీర్ ఖాన్, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు రామినేని సతీష్ , రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, అనంతగిరి మండల బాధ్యులు మరియు తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహశీల్దార్ ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు.



**నడిగూడెం, ఆగస్టు 19 ,ప్రజా జ్యోతి:**

జిల్లా ఉత్తమ తహశీ ల్దారుగా అవార్డు స్వీకరించిన నడిగూడెం మండల తహశీల్దార్ తాసిల్దార్ ను నడిగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ ఆధ్వర్యంలో మంగళవారం తహశీ ల్దార్ సరిత ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బోల్లం శ్రీనివాస్,తంగేళ్ల లింగయ్య, షేక్ జలీల్, మహమ్మద్ రఫీ,డాక్టర్ సైదులు,గంటెపంగు సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు, ఆన్లైన్ మోసాలపై.. అభ్యాస్ స్కూల్లో షీ టీం అవగాహన సదస్సు

**మిర్యాలగూడ, ఆగస్టు 19,( ప్రజాజ్యోతి ):**

మాదకద్రవ్యాలు, ఆన్లైన్ మోసాలు, మహిళా చట్టాలపై షీ టీం ఆధ్వర్యంలో మంగళవారం




పట్టణంలోని అభ్యాస్ స్కూల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎన్. ప్రభాకర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, విద్యార్థినులు ఇంటి బయట ఎదుర్కొంటున్న సమస్యలు వివరిస్తూ వాటి నుండి బయట పడేందుకు ఎలా సహాయం పొందాలి, చట్టాలు ఏ విధంగా అందుబాటులో ఉన్నాయి అనే అంశంపై వివరించారు. డయల్ 100 నెంబర్ ని ఆపత్కాలంలో ఎలా వినియోగించుకోవాలో తెలిపారు. ఆన్లైన్ మోసాలు, గేమ్స్ పట్ల యువత వ్యామోహం పెంచుకొని మోసాల బారిన పడుతున్నారని, వాటికి దూరంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా సొసైటీని పాడు చేస్తున్న మదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేయవద్దన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు బాధ్యులవుతారని తెలిపారు. చుట్టుపక్కల జరిగే అసాంఘిక కార్యక్రమాల సమాచారాన్ని పోలీసులకు అందజేసి బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాలు హెూంగార్డ్ జి. రవీందర్, బీసీ జేఏసీ నాయకులు చేగోండి మురళి యాదవ్, పాఠశాల కరస్పాండెంట్ నిరంజన్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించాలి - ఆర్డీవో శ్రీనివాసులు

### ఎరువుల దుకాణాలను పరిశీలించిన ఆర్డీవో

**చింతలపాలెం, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) :**

రైతులు నానో యూరియా వాడే విధంగా ప్రోత్సహించాలని హుజుర్నగర్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాసులు అన్నారు. చింతలపాలెంలో ఎరువుల దుకాణాలను మంగళవారం ఆయన తహశీల్దార్ సురేందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. చింతలపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఎస్ఎమ్ ట్రేడర్స్ దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు. యూరియా ఎరువు నిల్వలు, అమ్మకాలపై సమగ్రంగా ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదటి సారి భూమిలో యూరియా వాడకం జరిగింది కాబట్టి రైతులను నానో యూరియా వాడేలా ప్రోత్సహించాలని సూచించారు. యూరియా అమ్మకాలు రైతుల భూమి ఆధారంగా జరపాలని, అమ్మిన వెంటనే ఈ-పాస్ మెషీన్లో నమోదు చేయాలని, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లను



సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అధిక మొత్తంలో యూరియా విక్రయించరాదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట వ్యవసాయ అధికారి శశాంక్, డిసిసిబి డైరెక్టర్ వేములూరి రంగాచారి, డీలర్లు, రైతులు తదితరులు ఉన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆన్లైన్ అనుమతులు- ఎస్సై గోపాల్ రెడ్డి

**కోదాడ. రూరల్ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**



గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన పోర్టల్ లో కోదాడ మండల వ్యాప్తంగా ఉన్న ఉత్సవ కమిటీలు దరఖాస్తు చేసుకోవాలని కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్లో అనుమతి ప్రక్రియ తొందరగా పూర్తి చేసుకోవాలని,ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు ఇతర జాగ్రత్తలు తీసుకోని నిమజ్జనం అయ్యే వరకు మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

# ఖబర్దార్ రాజగోపాల్ రెడ్డి చంచాల్లారా..!

### ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి

### కాంగ్రెస్ కు ఒక్క ఓటెయ్యని మొహాలు...

### కాంగ్రెస్ ను ఓడించడానికి

### కంకణం కట్టుకున్న వాళ్లు

### కూసుకుంట్ల వద్ద లక్షల కూడబెట్టుకుని..కాంగ్రెస్ గెలవగానే గద్దల్లా వచ్చిన వాళ్లు..

### కాంగ్రెస్ ను నిలబెట్టిన చలమల్ల కృష్ణారెడ్డిని విమర్శించే స్థాయి మీకుందా..!

సంస్థాన్ నారాయణపురం,
ఆగస్టు 19, (ప్రజాజ్యోతి) : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దగ్గర చంచాలుగా పనిచేస్తున్న కొందరు ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు హెచ్చరించారు. సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన కొందరు రాజగోపాల్ రెడ్డి వద్ద గులాంగిరి చేస్తూ కాంగ్రెస్ పార్టీ జెండాలు నిలబెట్టిన పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి పై విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఏనాడూ కాంగ్రెస్ కు ఓటు వేయని వాళు , కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించడానికి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వద్ద కూలి తీసుకొని పనిచేసిన వాళ్ళు, చలమల్ల కృష్ణారెడ్డి పై అవాకులు చవాకులు పేలారని ధ్వజమెత్తారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వద్ద లక్షలు దోచుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గద్దల్లా వాలిన కొందరు వ్యక్తులు కృష్ణారెడ్డిని విమర్శిస్తే ఊరుకోవడానికి ఇక్కడ ఎవరు సిద్ధంగా లేరన్నారు. దోనూరు జైపాల్ రెడ్డి, ఉప్పల లింగస్వామి లాంటి మరికొందరు చల్ల మల్ల కృష్ణారెడ్డిని విమర్శిస్తున్నారని, ఆ స్థాయి మీకు ఎక్కడిదని అని వారు సూటిగా ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో చలమల కృష్ణారెడ్డి గ్రామ గ్రామాల పాదయాత్ర చేస్తూ నిద్రాహారాలు మాని కిందపడిన కాంగ్రెస్ జెండాలను మళ్లీ నిలబెట్టాడని కొనియాడారు. చలమల కృష్ణారెడ్డికి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులంతా వచ్చి సాధారణ ఎన్నికల్లో నీకే టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాజగోపాల్ రెడ్డి మళ్ళీ కాంగ్రెస్లోకి వచ్చి చలమల్ల కృష్ణారెడ్డికి అన్యాయం చేశాడన్నారు. అయినా సరే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని కృష్ణారెడ్డి మునుగోడు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడన్నారు. అలాంటి వ్యక్తిపై చోటామోటా నాయకులు నోటికి వచ్చిన మాటలు మాట్లాడి విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇలాంటి వారిని దగ్గర పెట్టుకొని వచ్చే స్థానిక ఎన్నికల్లో ఎలా గెలుస్తారని నిలదీశారు. మీవి స్థానిక ఎన్నికల్లో గెలిచే మోహాలేనా అని ప్రశ్నించారు. ఎప్పటికైనా ఇలాంటి వారిని రాజగోపాల్ రెడ్డి ప్రోత్సహించవద్దని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ రాసమల్ల యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలివేరు నరసింహ, మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు, నాయకులు రామోజీ హరికుమార్, బిట్టు సత్యనారాయణ, చెక్క నరసింహ, మీనుగు గోపాల్, బైకని నరేందర్, కొండవీటి మల్లికార్జున్ రెడ్డి, సంజీవరెడ్డి, బోయిని నరసింహ, చిలువేరు లింగం, ఎల్లంకి నరేష్, చాపల నరసింహ, ఎల్లంకి నరసింహ, వీరస్వామి ,బుష్, ఏపూరి శివయ్య, బాతరాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్లోనీ మెడికల్ షాప్ తనిఖీ చేసిన డ్రగ్ ఇన్స్పెక్టర్.....



**తుంగతుర్తి, ఆగస్టు 19, (ప్రజా జ్యోతి):**

గత మూడు రోజుల క్రితం మండల కేంద్రంలోని సాయి బాలాజీ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ వికటించి గర్భిణీ మహిళా మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో మంగళవారం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్ స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు తో కలిసి ప్రైవేట్ హాస్పిటల్ లోనీ మెడికల్ షాపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆపరేషన్ల కోసం వాడుతున్న యాంటీ బయటిక్ మందులతో పాటు ఇతర మందులను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో భాగంగా సంబంధిత ఆర్ఎంపి వైద్యుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహారావు తెలిపారు. ఆయన వెంట ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

# ముత్యాలమ్మ తల్లి బోనాలు

**నార్కట్ పల్లి, ఆగస్టు 19( ప్రజా జ్యోతి )**



నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవం ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవం ఘనంగా జరిగాయి. మంగళవారం నాయి బ్రాహ్మణులు బోనంకుండల నైవేద్యంతో, డప్పు మేళాలతో ఊరేగింపుగా సామూహికంగా, దేవాలయంలో ముత్యాలమ్మ తల్లికి బోనాలుసమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపురం శివ శంకర్, ప్రజ్ఞాపురం సత్తి, రాము, శీను, సత్తయ్య, శివరాం, కృష్ణ చెన్నారపు సత్తయ్య, సత్తయ్య, సైదులు పాల్గొన్నారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కేసులు.. ఆర్డీవో వేణు మాధవ రావు

**తుంగతుర్తి, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):**




రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే డీలర్లపై కేసు లు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా ఆర్డీవో వేణుమాధ రావు అన్నారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ పాటు పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను తహసిల్దార్ దయానందం తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాకు రిజిస్టర్లు, గోదాంలు, తూకం యంత్రాలు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... రైతులకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులు, విత్తనాలు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని సూచించారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, యూరియా, డీఏపీ, ఇతర మందులు, విత్తనాలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని ఆదేశించారు.

# రెగ్యులర్ డిగ్రీకి సమానంగా అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ

### ప్రొఫెసర్ ధర్మానాయక్

**రామన్నపేట ఆగస్టు 19**

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీకి రెగ్యులర్ డిగ్రీ తో సమానంగా విలువ ఉన్నదని జేడీ ప్రొఫెసర్ ధర్మానాయక్ పేర్కొన్నారు. మంగళవారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రహత్ ఖానం అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రస్తుత విసి అయినటువంటి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో వివిధ వినూతన కార్యక్రమాలను ప్రవేశపెట్టి యూనివర్సిటీని దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో ఏ యూనివర్సిటీలో లేనటువంటి కోర్సులు మన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉన్నాయని, సామాజికంగా ఆర్థికంగా



వెనుకబడినటువంటి వర్గాల వాళ్ళు, చదువును మధ్యలో ఆపేసినటువంటి వాళ్ళు, బయట ఏదైనా ప్రైవేట్ కంపెనీలలో గాని, ఎక్కడైనా పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తున్నటువంటి వాళ్ళు వీటిని ఉపయోగించుకొని డిగ్రీని పూర్తిచేసుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రహత్ ఖానం మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్ల ప్రవేశపెట్టేటువంటి అవకాశం ఉన్నదని, మరియు ఒకేసారి డ్యూయల్ డిగ్రీ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది

# గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

**ఆలేరు, ఆగస్టు 19(ప్రజా జ్యోతి):**

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే పెన్షన్ విగ్రహ దిన మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మాధవి జోసెఫ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మహా ధర్నా గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగానే సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఈ డిమాండ్ కోసం సెప్టెంబర్ 1న జరిగే మహాధర్నాలో వేలాదిగా ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగం మండల ప్రధాన కార్యదర్శి నా రెడ్డి దశమంత రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్, చామల శ్రీధర్, సత్యవతి, లక్ష్మణ్, రవీందర్, నాగేశ్వరరావు, సుకన్య, పారిజాత, శ్వేత, బిందు, గంగమ్మ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి...!

**– డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు**

**స్వీయరక్షణ, శారీరక దృఢత్వం కోసం మహిళా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ శిబిరం**

**మెలకువలు నేర్పించిన కరాటే కోచ్ శ్రీధర్**

**మిర్యాలగూడ, ఆగస్టు 19,( ప్రజాజ్యోతి ):**

పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు. మంగళవారం పట్టణంలోని స్థానిక ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో స్వీయ రక్షణ, శారీరక సామర్థ్యం పై మహిళ పోలీస్ సిబ్బందికి




ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది విధుల్లో చేరారని, అన్ని పోలీస్ డ్యూటీలను, రాత్రి గస్తీలతో సహా నిర్వహిస్తూ ఉన్నారని ఇది చాలా అభినందనీయమని అన్నారు. విధి నిర్వహణలో అనుకోని





విపత్తులను ఎదుర్కోనేందుకు స్వీయ రక్షణ, శారీరక దృఢత్వం కలిగి ఉండాలన్న ఆలోచనతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేక ఆలోచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. మిర్యాలగూడ డివిజన్లోని 14 పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి ఈ ప్రత్యేక శిబిరంలో కరాటే కోచ్ శ్రీధర్ ఆధ్వర్యంలో మెలకువలు నేర్పించడం జరిగిందన్నారు. వీటిని నిత్యం ప్రాక్టీస్ చేయడం ద్వారా మహిళా సిబ్బంది శారీరక దృఢత్వం పెరగడంతో పాటు ,స్వీయ రక్షణ పై ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా ఎస్పీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు మోతీరామ్, జెట్టి సోమ నరసయ్య, పి నాగ దుర్గాప్రసాద్, ఎస్సైలు రాంబాబు, పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి...

తాటికొండ సీతయ్య.. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు....



**తుంగతుర్తి, ఆగస్టు19, (ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి పట్టణ కేంద్రం లో భారత స్వాతంత్రం కోసం కృషిచేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీ లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.. గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా. నాయకులు గుండగాని రాములు గౌడ్ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈగ నాగన్న, ఆర్యవైశ్యులు బండారు దయాకర్,తల్లాడ కేదారి,ఓరుగంటి శ్రీనివాస్,ఓరుగంటి అశోక్,గుండా శ్రీనివాస్,గుమ్మడివెల్లి శ్రీనివాస్,మాశెట్టి వెంకన్న,బుద్ధా వీరయ్య, ఓరుగంటి సుభాష్,తోట సత్యనారాయణ,తల్లాడ బిక్షం,తల్లాడ శ్రీహరి, తల్లాడ శ్రీనివాస్,తాళ్లపల్లి సోమన్న,గోపారపు సత్యనారాయణ, ఇరుకుల్ల రాజు,తల్లాడ నారాయణ పాల్గొన్నారు.

# నానో యూరియా వాడకంతో రైతులకు లాభం: ఆలేరు వ్యవసాయ అధికారి శ్రీనివాస్

**నానో యూరియా ఉపయోగం గురించి రైతులకు తెలియజేస్తున్న అధికారి**

ఆలేరు, ఆగస్టు 19(ప్రజా జ్యోతి): ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో మంగళవారం రైతులకు నానో యూరియా వాడకం పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, అర లీటరు నానో యూరియా ఒక బస్తా యూరియాకు సమానం. వృథా తక్కువ, ప్రయోజనం ఎక్కువ. పంటల దిగుబడిలో కూడా మంచి ఫలితాలు వస్తాయి అని తెలిపారు. నానో యూరియా ద్రవరూపంలో ఉండడం వలన రవాణా, నిల్వ, వినియోగం సులభమని, యూరియా వినియోగాన్ని 25%-%40 శాతం వరకు తగ్గించవచ్చని, కాలుష్యాన్ని తగ్గించి దిగుబడిని 8 శాతం పెంచుతుందని వివరించారు.నానో యూరియా లీటరు నీటికి 4 మిల్లీ లీటర్ల నానో యూరియా కలిపి స్ప్రే చేయాలి. డ్రోన్ ద్వారా కూడా వినియోగించవచ్చని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఈవో శివకుమార్, రైతులు రమేష్, మల్లేష్, మాధవరెడ్డి, బాల్ నర్సయ్య, పాపయ్య, అంజయ్య, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు మండలంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

ఆలేరు, ఆగస్టు 19(ప్రజా జ్యోతి): 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆలేరు పట్టణంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాయపురం నరసింహులు, జిల్లా కోశాధికారి తునికి దశరథ, మండల ప్రధాన కార్యదర్శి కోల నరేష్ కుమార్, కోశాధికారి సీసా రాజేష్, జిల్లా సలహాదారుడు ఇప్పకాయల ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు వట్టిపల్లి శివకుమార్, సహాయ కార్యదర్శి కళ్లెం తిరుమలేష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు రాయపురం శేఖర్, గంజి వెంకటేష్, జన్నే రవి, బిట్టుకూరి వినయ్, మాణిక్యాల ఈశ్వర్ తో పాటు మండల సీనియర్ ఫోటోగ్రాఫర్లు కోలలింగం, రాయపురం భాస్కర్, వెంగల్ దాస్, శ్రీకాంత్, చింతల ఉదయ్, అశోక్ ఉదయ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.




# కోదాడ క్లస్టర్ ఉద్యాన విస్తరణ అధికారిగా ముత్యంరాజు

**కోదాడ టౌన్, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):**



కోదాడ క్లస్టర్ ఉద్యాన విస్తరణ అధికారిగా రంగు ముత్యంరాజు మంగళవారం బాధ్యతలు స్వికరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలో ని కోదాడ, అనంతగిరి, చిలకూరు మండలలో ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు ఉద్యాన శాఖ ద్వారా అందించే రైతులను పోదెందుకు సంప్రదించాలన్నారు. ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటల పెంపకం, కూరగాయల సాగు, ఆయిల్ పామ్ తోటల సాగు, పూల తోటల సాగు, తుంపర, బిందు సేద్యం పరికరాలకు రాయుతిలు అందజేస్తున్నామన్నారు. మామిడి తోటలు సాగు చేసే రైతులు పాత తోటల పునరుద్దరణ పథకంలో భాగంగా కొమ్మ కత్తిరింపులకు ప్రభుత్వం ద్వారా ఎకరానికి 9600/- రూపాయలను రాయితీగా అందజేస్తున్నమన్నారు. మామిడి తోటలో కొమ్మ కత్తిరింపులు చేసే రైతులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఉద్యాన పంటల సాగుకు సూచనలు, సలహాలు,రాయితి కోసం ఆయా మండలాల రైతులు 8639089839 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## నాగరాజుకు డాక్టరేట్

**రామన్నపేట ఆగస్టు 19 ప్రజా జ్యోతి**




మండలానికి చెందిన నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ నకిరేకంటి నాగరాజు ఇస్రో చైర్మన్ వి నారాయనన్ చేతులమీదుగా డాక్టరేట్ పట్టా స్వీకరించారు. మంగళవారం నిర్వహించిన ఉస్మానియా యూనివర్సిటీ 84 వ స్నాతకోత్సవం సందర్భంగా ఈ పట్టాను స్వీకరించానని డాక్టర్ నకిరేకంటి నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.హిందీ దళిత్ కహానియో మే చిత్రత్ దళిత్ జీవన్ కా యథార్థ్ మే 1980-2010 కే సందర్భ మే అను అంశం పై థీసిస్ సమర్పించిన సందర్భంగా ఈ రోజు నిర్వహించిన స్నాతకోత్సవం లో ఇస్రో చైర్మన్ డాక్టర్ వీ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ?

# తండ్రి స్వీపర్ తనయుడు డాక్టరేట్

### తండ్రి కల నెర వేర్చిన తనయుడు

### జిల్లాలో మొదటి ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పట్టా

### పట్టా పొందిన ప్రమోద్ కుమార్



**గరిడేపల్లి,ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):**

తండ్రి గ్రామ పంచాయతీ స్వీపర్ గా పని చేస్తూ తనయుడు ని డాక్టరేట్ చేసిన ఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో చోటుచేసుకుందివివరాలు ఇలా ఉన్నాయి కల్మచెరువు గ్రామానికి చెందిన అమరారపు సైదులు కుమారుడు ప్రమోద్ కుమార్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పొంది తండ్రికల నెరవేర్చాడు.మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన డాక్టర్ ప్రధానోత్సవంలో అందుకోవడం జరిగింది. సూర్యాపేట జిల్లాలో మొట్టమొదటి సారిగా ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పొందడం మరో విశేషంగా నిలిచిపోయాడు.తండ్రి స్వీపర్ గా పనిచేస్తూ ఉన్నత చదువులు చదివించి కొడుకుని ప్రజలు ప్రయోజకవంతుని చేయడంతో గ్రామస్తులు పలువురు తండ్రినీ ప్రశంసంచారు.ప్రమోదు ఒక ప్రైవేట్ కాలేజీలో ఇంజనీరింగ్ కాలేజీలో లెక్చరర్ గా బోధన చేస్తూ భార్య గురు పిల్లలను సాదుకుంటూ రాత్రి సమయంలో సెలవు రోజుల్లో ఇష్టపడి చదివి ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పొంది ఎందరికో ఆదర్శప్రాయుడయ్యాడు నాన్న కష్టాన్ని చూసి కష్టపడి చదివానని ఇంకా ఎన్నో అవరోధాలను చేరుకుంటానని ప్రమోద్ తెలిపారు. గ్రామస్తులు పలువురు ప్రమోదు ను ప్రశంసించారు.

# సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

### ఏర్పాట్లు చేసి, సమన్వయం చేసుకోవాలి

### సమావేశంలో సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత



**రామన్నపేట, ఆగస్టు 19 ప్రజా జ్యోతి**

సెప్టెంబర్ 13 జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించి సత్వర పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయం తో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామన్నపేట, వలిగొండ, అడ్డగుడూరు ఎస్ఐ లు నాగరాజు, యుగేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టి యు జె ఎ సి,టి యు ఎస్ ఎస్ రౌండ్ టేబుల్ సమావేశం

### తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి

### తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 19(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి,తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రహ్మాండ్లపల్లి కళ్యాణ మండపంలో మంగళవారం టి యు జేఏసీ,తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో కేసులకు,పోలీసు తూటాలకు భయపడకుండా రాష్ట్రం ఏర్పాటు సాధన ధ్యేయంగా ఉద్యమంలో పాల్గొన్నామని గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం,నాలుగు గదుల ఇండ్ల నిర్మాణం,30 వేల పెన్షన్ సౌకర్యం కల్పించి,ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉద్యమకారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య,వైద్యం,ఉద్యమకారులకు 20 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల ముందే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని లేని పక్షంలో మరో ఉద్యమానికి శ్రీకారం చూడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చంద్రన్న ప్రసాద్,క్రిస్టఫర్,బి.లావణ్య,వైస్ ప్రెసిడెంట్ లు అంజలి కుమారి,హరి ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్జా రెడ్డి,సలహాదారులు శంకర్ రావు,తెలంగాణ సినిమా వేదిక రాష్ట్ర అధ్యక్షులు లారా,కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి,తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూసుఫ్,రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కపాక కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి జటంగి సౌనయ్య,రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన గంగయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి పులిగుజ్జు రామచంద్రయ్య,టియు జేఏసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గోనే విజయ,ఖమ్మం పాటి లక్ష్మమ్మ,తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక జిల్లా అధ్యక్షురాలు తండు దేవిక,జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల ఉమా,పట్టణ అధ్యక్షురాలు బంటు ఎల్లమ్మ, ప్రధాన కార్యదర్శి సుజాత, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎస్ కె సయ్యద్, చిత్తలూరి లింగయ్య, దుబ్బ రమేష్, 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మినారాయణ, తన్నీరు వాసుదేవ్, బుద్ధ సత్యనారాయణ, చామకూరి నరసయ్య, అబ్దుల్ కరీం, మాదా శ్రీనివాసరావు, ఓగిరాల సుజి, రాములన్న, జి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండజిల్లా సాక్షి సీరియల్ ఫోటో జర్నలిస్టు కు ఉత్తమ ఛాయాచిత్రం అవార్డు

**నల్గొండ ఆగస్టు 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఫోటోగ్రఫీ పితామహులు డాక్టర్ ఎన్ భగవాన్ దాస్ ఐ ఏ ఎస్, ఎఫ్ పి ఎస్ ఏ మరియు శ్రీ బండి రాజన్ బాబు ఎఫ్ ఆర్ పి ఎస్ జ్ఞాపకార్థం ఆగస్ట్ 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 2025 సందర్భం గా ఫొటోజెనిక్ ఆర్ట్స్ సర్కిల్ ఆంధ్ర ప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి అనుబంధం గా నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటోలో, సబ్జెక్ట్, కంపోసిషన్, టెక్నికల్, మరియు లైటింగ్ అంశముల ప్రాతిపదికగా ఏర్పాటుచేసిన తెలుగు రాష్ట్రాల పోటీలలో నల్లగొండకు చెందిన సాక్షి సీరియల్ ఫోటో జర్నలిస్టు కంది



భజరంగ్ ప్రసాద్ కు ఉత్తమ ఛాయాచిత్రం అవార్డుకు ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమి కార్యదర్శి, ఫోటో జనీక్ ఆర్ట్ సర్కిల్ ఫౌండర్ కానాల సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులను త్వరలో అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

# రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో నల్గొండ ఫోటో జర్నలిస్టులకు అవార్డులు





**నల్గొండ ఆగస్టు 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ప్రపంచ ఫోటోగ్రఫీ(2025) దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ వారు నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన పోటీలో నల్గొండ జిల్లాకు చెందిన నలుగురు ఫోటో జర్నలిస్టులకు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రాజీవ్ యువ వికాసం తెలంగాణలో ఉత్తమ వార్త చిత్రాలు ఫోటోగ్రఫీ పోటీలలో ముచ్చర్ల విజయ్ కుమార్,(ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్) ముచ్చర్ల శ్రీనివాస్, (ది హాన్స్ ఇండియా)కారింగు శ్రీనివాస్, (మనం న్యూస్ ఫోటోగ్రాఫర్) కారింగు వెంకన్న (నవతెలంగాణ ఫోటోగ్రాఫర్) అవార్డులు గెలుపుపొందారు. ఎఫ్ టి సి సి ఐ తెలంగాణ టూరిజం వారు నిర్వహించిన పోటీలలో రాష్ట్ర ప్రథమ బహుమతి ముచ్చర్ల శ్రీనివాస్, (ది హాన్స్ ఇండియా) గెలుపొందారు. రాష్ట్ర సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కె. రామకృష్ణారావు, ఐ.ఎ.ఎస్. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వం, సిహెచ్. ప్రియాంక, ఐ. ఎ. ఎస్ స్పెషల్ కమిషనర్, ఐ అండ్ పిఆర్ డిపార్ట్‌మెంట్, కె. శ్రీనివాస రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, తెలంగాణ ప్రభుత్వం. డాక్టర్.జి. మాల్సూర్ (సీఎం చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (సిపిఆర్ఓ) చేతులమీదుగా గ్రీన్ పార్క్ హెూటల్ హైదరాబాద్ లో అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, కుల సంఘ నాయకులు వారికి అభినందనలు తెలియజేశారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ తో ప్రచారం



**ఆలేరు, ఆగస్టు 19(ప్రజా జ్యోతి):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర నాలుగో మహాసభలు హైదరాబాద్‌లోని మేడ్చల్‌లో జరగనున్న సందర్భంగా మంగళ వారం ఆలేరు పట్టణంలో ప్రధాన వీధులలో పోస్టులను అతికిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్కా వెంకటేష్ పోస్టర్లతో ప్రచారం నిర్వహిస్తూ ప్రధాన వీధులలో పోస్టులను అతికించాడు. రాష్ట్ర మహాసభలలో ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలపై తీర్మానాలు చేయబోతున్నట్లు తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు ఆంజనేయులు, శ్రీనివాస్, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**ఆత్మకూర్ ఎం ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి)**

ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2017%-%18 బ్యాచ్ పదవ తరగతి మిత్రుడు పాలడుగు గ్రామానికి చెందిన శివరాత్రి నవీన్ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందడం జరిగింది.వారి పదవ తరగతి స్నేహితులు నవీన్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా స్నేహితుని కుటుం బాన్ని ఎలాగైనా ఆదుకోవాలని తోటి స్నేహితులు వారి కుటుం బానికి 15,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుం బానికి అందజేశారు...ఈ కార్యక్రమంలో నరేష్ సాయి. వినయ్. మహేష్. నరేష్.మహేష్ పలువురు స్నేహితులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురుకులంలో భోజనం పరిశీలన

రాజాపేట ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) రాజపేట మండల కేంద్రం లోని గురుకుల పాఠశాల, కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. గురుకుల పాఠశాలలోని భోజనాలు, వారి వసతి సదుపాయాల గురించి యువజన కాంగ్రెస్ నాయకులు కళాశాల ప్రిన్సిపాల్ ని, అధ్యాపక బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో ఆరోగ్యవంతమైన సురక్షిత భోజనాన్ని అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలను సందర్శించు సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన సురక్షితమైన భోజన సదుపాయాన్ని, సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు మంగకిరణ్, యాదాద్రి పాల్గొన్నారు.

## ఘనంగా186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 19(ప్రజాజ్యోతి):**



మద్దిరాల మండలం లో186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మద్దిరాల మండలం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరించి ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,మద్దిరాల మండల ఫోటో %డ% వీడియోగ్రాపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మల్లేష్ గౌడ్ ఫోటోగ్రఫీ జండా ఆవిష్కరణచి అనంతరం మాట్లాడుతూ.ఫోటోగ్రాఫర్లందరూ ఐక్యమత్యంగా ఉండాలని అసోసియేషన్ సంఘటితంగా ముందుకు పోవాలని ఫోటోగ్రాఫర్లకు ఎలాంటి సమస్య వచ్చినా సంఘం ద్వారా పరిష్కరించుకోవాలని 1000 మాటల కన్నా ఒక ఫోటో మిన్న చరిత్రను చూపించేది ఫోటో,కాలగర్భంలో కలిసిపోతున్న చరిత్రను చూపించే సజీవ సాక్ష్యము ఫోటో,ఇలాంటి ఫోటోగ్రఫీ రాను రాను ఈ సెల్ ఫోన్లు వచ్చిన తర్వాత చాలా వృత్తిలో రాణించలేకపోతున్నారు ఫోటోగ్రఫీ రంగంలో ఉన్నవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అర్హులైన ఫోటోగ్రాఫర్లకు సబ్సిడీ లోన్స్ అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్స్ రాత్రనకా పగలనకా ఫోటోగ్రఫీ కార్యక్రమంలో పాల్గొన్న ఫోటోగ్రాఫర్లకు స్పెషల్ డ్రైవ్ గా ఫోటోగ్రఫీ కుటుంబాలకి ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం అందించాలని ఫోటోగ్రఫీ భవనం కట్టించాలని రాగిరి మల్లేష గౌడ్ డిమాండ్ చేశారు జరిగినది.ఈ కార్యక్రమంలో మండల సభ్యులు సంతోష్,నారాయణ ,నరేష్, వెంకన్న, లోకేష్,శేఖర్,ఆనంద్,రవి,ప్రభాకర్,శివకృష్ణ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 186 వ ఫోటోగ్రాఫర్ దినోత్సవం వేడుకలు..




**నాగార్జున సాగర్ ఆగస్టు 19 ప్రజా జ్యోతి**

మనస్సులను రంజింప చేసే శక్తి ఫోటోకు ఉంది.వంద మాటలను ఒక్క ఫోటో లో చూడగలం ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యులు అన్నారు,మంగళవారం186 వ ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా నాగార్జునసాగర్ ఫోటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో సాగర్ ప్రాజెక్టు ప్రధాన పౌరాన్ వద్ద సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు,ముందుగా ఫోటోగ్రఫీ పితామహులు లూయిస్ డాగ్యూరే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు,ఆ తరువాత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ జీవిత సత్యాలను,మానవ జీవన విధానాన్ని ఒక్క ఛాయా చిత్రం సంపూర్ణంగా ఆవిష్కరిస్తుంది,మనస్సులను రంజింప చేసే శక్తి ఫోటోకు ఉంది.వంద మాటలను ఒక్క ఫోటో లో చూడగలం,ఫోటోగ్రఫీ.విషాద సంఘటనలే కాదు.ఆహ్లాదకరమైన దృశ్యాలను అందిస్తుంది,ప్రకృతి లో ఉండేంత అందం మరెక్కడా ఉండదు. అలాంటి అందాలను బంధించేదే ఫోటోగ్రఫీ. అని అన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహ, రాజు,శివనాగులు,శంకర్,కనకరాజు అప్పారావు, స్వతంత్ర బాబు,అమ్మోరయ్య, నరేంద్ర,ధనరాజు,తాతాం ావు,కృష్ణ,సురేష్ పుస్పాటి,కోదండ,వెం కటేశ్వర్లు, వెంకటేష్ , వెంకటేష్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల స్థాయి టిఎల్ఎం మేళ ప్రదర్శన



**హాలియా,ఆగస్టు19(ప్రజా జ్యోతి ) :**

మండల స్థాయి టిఎల్ఎంను మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియా ఆవరణలో మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు బోధనోపకరణాల సామాగ్రితో వచ్చి సందడి చేశారు.పోటీపడి మరి ఉపాధ్యాయులు టిఎల్ఎంను తయారుచేసి తీసుకువచ్చి ప్రదర్శించారు.ఈ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రారంభించి మాట్లాడుతూ బోధనోపకరణాల ద్వారా విద్యాబోధన విద్యార్థులకు సులభతరంగా అర్థమవుతుందని అన్నారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని సృజనాత్మకతను వెలికితీస్తుందని చెప్పారు.ఈ మేళాకు మండలంలోని 29 ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి 32 మంది ఉపాధ్యాయులు పాల్గొని 245 బోధన ఉపకారణాలను తయారుచేసినారు.ఇందులో 10 ఉపకరణాలను గుర్తించి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే టిఎల్ఎం మేళా కు పంపడం జరుగుతుందని మండల విద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు ప్రకాష్,నాగిరెడ్డి,దాస వెంకన్న, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేరుమాళ్ల వెంకటేశం, మంచి కంటే మధు,కట్ట మధు,చిన్న వెంకటరెడ్డి, రాజశేఖర్,సయ్యద్ మియా, రవీందర్,ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**కోదాడ టౌన్, ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి):**

ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగూరే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఫోటోగ్రాఫర్లుసూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కోదాడ ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిల్లుట్ల వెంకట మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అంటేనే గత తీపి జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది ఫోటో అంటే ఒక బొమ్మ కాదు ఆ ఫోటోలో నానా అర్థాలతో కూడిన ప్రతిఫలం కనిపిస్తుంది అలాంటి ఫోటోగ్రఫీ ఈరోజు లో కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుంది ఫోటోగ్రాఫర్లందరూ యూనిటీగా ఉండి సమిష్టిగా యూనియన్ ని ముందుకు తీసుకెళ్లారు అన్నారుఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్ , సీనియర్ ఫోటోగ్రాఫర్ సాయి వంశీ రాంబాబు, శ్యామల సైదులు ,సలిగంటి మురళి, కృష్ణ, విష్ణు, సైదాచారి, సైదా, ఫసి, మార్ల శేఖర్ రెడ్డి, నాగరాజు, నరసింహారావు, సురేష్, శ్రవణ్ పాల్గొన్నారు.



# రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టును మంజూరు చేయాలి

### చర్లగూడెం ప్రాజెక్టుతో పాటు ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టాలి

### సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందించాలి

### ప్రజల దశాబ్దాల కలను ప్రభుత్వం నిజం చేయాలి

### రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జీపుజాత ప్రారంభం

### ఈనెల 22న జరిగే సదస్సును జయప్రదం చేయాలి

### రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 19, (ప్రజాజ్యోతి) :**

చర్లగూడెం ప్రాజెక్టుతో పాటు రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టును వెంటనే చేపట్టాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బూరుగు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శివన్న గూడెం వద్ద చర్లగూడెం లో నిర్మిస్తున్న ప్రాజెక్టుతో పాటు రాచకొండ ఎత్తిపోతలకు డిపిఆర్ ని తయారుచేసి ప్రభుత్వం ఆమోదించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామం నుంచి రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలని డిమాండ్ తో రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జీపు జాత



ప్రారంభమైంది. నాలుగు రోజులపాటు రెండు మండలాలలో జీపు జాత ద్వారా ప్రజలను ,రైతులను, కార్మికులను కలుస్తూ కరపత్రాలను పంచుతూ రాచకొండ ఎత్తిపోతల పథక విశేషాలను వివరిస్తూ ప్రచార యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో సాగునీరు లేక దశాబ్దాలుగా రైతులు, ప్రజలు, కార్మికులు వలస బతుకులు బతుకుతున్నారన్నారు. కనీసం తాగడానికి కూడా మంచినీరు లేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వ్యవసాయ రంగం కుదేలు అయిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం చేపట్టిన చర్లగూడెం ప్రాజెక్టు పూర్తికావస్తుందన్నారు. కానీ ఈ ప్రాజెక్టు ద్వారా సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలలోని అన్ని గ్రామాలకు సాగునీరు రాదన్నారు. అందుకే రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును వెంటనే ప్రభుత్వం మంజూరు చేస్తే ఈ రెండు మండలాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందడమే కాకుండా చుట్టుప్రక్కల మండలాలకు గ్రామాలకు సాగునీరు లభిస్తుంది అన్నారు. అందుకే రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. అందుకోసం ఈనెల 22న సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రైతులు, కూలీల తో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజు శ్రీనివాసాచారి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దోడ యాదిరెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గంగదేవి సైదులు, సిఐటియు నాయకుడు ఎండి పాషా, రైతు సంఘం నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, దొంతగాని పెద్దులు, జి ఎం పి ఎస్ నాయకుడు బండారు నరసింహ, చింతకాయల నరసింహ, పిట్ట రాములు, జనిగల నరసింహ, గుండు జంగయ్య, బద్దుల వెంకటేశం, గాజుల అంజయ్య, కొమ్ము మల్లేశం, చిలువేరు గాలయ్య, సుక్క స్వామి, గుండు నరసింహ, దోనూరు బుచ్చిరెడ్డి, పంకిర్ల యాదయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలమైన కల్వర్టు తక్షణమే నిర్మించాలి

### – సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడరూరల్, ఆగస్టు 19,(ప్రజాజ్యోతి):**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి, తక్కెళ్ళపాడు, తడకమళ్ళ, గ్రామాలలో సమస్యల అధ్యయన యాత్రను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేస్తూ,మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి, తక్కెల్లపాడు, తడకమళ్ళ కు వెళ్లే దారిలో ముల్కలకాల్వ మేజర్ పై ఉన్న కల్వర్ట్ కూలిపోయి



ప్రమాదకరంగా ఉన్నదని గుర్తించడం జరిగిందన్నారు. అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికనా కల్వర్ట్ నిర్మించి సమస్యను పరిష్కరించి ప్రమాదాలు జరగకుండా చుడాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరారు. సిపిఎంనిర్వహిస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్నటువంటి ప్రజానీకం ఎక్కువ సంఖ్యలో హాజరై వారి అభిప్రాయాలను, సమస్యలను తెలియజేసి సిపిఎం నిర్వహించే భవిష్యత్తు పోరాటాల్లో వారి వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల నాయకులు చౌగాని వెంకన్న, నాగ్ హుస్సేన్, శాఖ కార్యదర్శి గుండు నాగయ్య, శంకర్,రాము, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ పోచంపల్లిలో ఫోటోగ్రఫీ దినోత్సవం



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)

మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోటోగ్రఫీ జెండాను అసోసియేషన్ అధ్యక్షుడు దోర్నాల గణేష్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లు రచ్చ గణేష్, దోర్నాల కరుణాకర్, చెరుపల్లి లక్ష్మణ్ లను ఫోటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, వృద్ధులకు, గర్భిణీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుద్దేటి పాండు, ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, ప్రధాన కార్యదర్శి మక్తల కృష్ణ, సహాయ కార్యదర్శి మాచర్ల కృష్ణానందం, కోశాధికారి రవ్వ నవీన్, సభ్యులు గోదాసు శేఖర్, దోర్నాల సదానందం,కర్నాటి గణేష్, ఉమాకాంత్, వంగూరి నరేష్, మల్లేష్, రామకృష్ణ, బాల్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# తల్లి త్యాగం శ్రమ ప్రోత్సాహంతో పిహెచ్ డి పూర్తి

## కోదాడ ప్రాంత వాసికి పిహెచ్ డి డాక్టరేట్ ప్రధానం

కోదాడ టౌన్, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణానికి చెందిన మాడభూషణం రాజ్యలక్ష్మి (కరుణ టీచర్) ప్రైవేట్ పాఠశాలలో చిన్న ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఎన్నో కష్టాలు పడుతూ జీవనం సాగిస్తూ భర్త తన పిల్లల చిన్నతనంలోనే దూరమయ్యారు, తన పెద్ద కుమారుడితో పాటు రెండో కుమారుడు గోపికృష్ణను ఉన్నత విద్యను నేర్పించి తన త్యాగంతో, ప్రోత్సాహంతో కుమారుడిని ఉన్నత స్థాయి విద్య పిహెచ్ డి వరకు పూర్తి చేయించిన తల్లి త్యాగం మరువలేనిది, వివరాల్లోకి వెళితే కోదాడ ప్రాంతానికి చెందిన మాడభూషణం గోపికృష్ణ భౌతిక శాస్త్రంలో పిహెచ్ డి పూర్తి చేశారు కోదాడ పట్టణంలో డిగ్రీ వరకు పూర్తి చేసి హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించారు. ప్రస్తుతం శ్రీనిధి ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ 2010 నుండి సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ కొనసాగుతున్నారు పీహెచ్డీ పూర్తి చేయటం పట్ల తనకు విద్య నేర్పిన గురువులకు అధ్యాపకులు సహచరులకు బంధుమిత్రులకు ముఖ్యంగా తన



భార్య వైష్ణవి,పిల్లలు శ్రీభార్గవి, కొడుకు శ్రీహన్, సోదరుడు వెంకటేష్ అతని కుటుంబ సభ్యులు మరియు తోటి మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రత్యేకంగా ప్రగతి విద్యా నిలయం వ్యవస్థాపకులు కొండపల్లి మురళీధర్ రావు వారి కుటుంబం మరియు స్నేహితులను ఎంతో రుణపడి ఉన్నానని గుర్తు చేశారు.

# పెండింగ్ లో ఉన్న ఆశా వర్కర్ల పారితోషకాలు వెంటనే ఇవ్వాలి



ఆగస్టు 19 వేములపల్లి ప్రజా జ్యోతి

వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశల సమస్యల పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ సంవత్సరాల కొద్ది గ్రామాల్లోని పేద ప్రజలకు మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తూ రకరకాల వ్యాధులను గుర్తిస్తూ ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు తగు చర్యలు ప్రజలకు చెపుతూ ప్రజల ఆరోగ్యాల కోసం అనేక సేవలు చేస్తున్న ఆశ వర్కర్ల సమస్యలను పాలకులు పట్టనట్టు చూస్తున్నారు. ఎంతోమంది పాలకులు మారుతున్నప్పటికీ కూడా వీరి బ్రతుకులు మాత్రం మారే పరిస్థితి లేదు. ఎన్నికల ముందు ఎన్నో రకాల హామీలు ఇస్తున్న పాలకులు ఆశాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతన చట్టం ప్రకారం వారికి కనీసం నెలకు 26000 ఇవ్వాలి అని చెప్పి ఎన్నో రకాల పోరాటాలు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కూడా పాలకులు దున్నపోతు మీద వాన కుర్సినట్లు ప్రవర్తిస్తున్నటువంటి పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు గద్దె మీద కూర్చొని సుద్దులు చెప్పుడు కాదు ఇప్పటికైనా వీరి సేవలను గుర్తించి వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు తదనంతరం డాక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది . ఆ తర్వాత ఆశాల మండలం జనరల్ బాడీ సమావేశం జరిపి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. మండల ఆశా సంఘం నూతన అధ్యక్షురాలుగా పుట్టల రాధిక కార్యదర్శిగా చెవుల దేవకమును ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కోడి రెక్క వెంకన్న డివైఎఫ్ఐ నాయకులు వద్దే గాని సైదులు ఆశ మండల అధ్యక్షురాలు పుట్టల రాధిక కార్యదర్శి చెవుల దేవకమ్మ రజిత సుజాత విగ్నేశ్వరి రేణుక ఝాన్సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన ఉత్తరప్రదేశ్ టూరిజం ప్రతినిధులు



నాగార్జునసాగర్ ఆగస్ట్ 19 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం అత్యంత ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన బుద్ధవనాన్ని ఉత్తరప్రదేశ్ పర్యాటక రంగానికి చెందిన ప్రతినిధులు మంగళవారం సందర్శించి పరిశీలించారు.ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో కౌశాంభి జిల్లాలో ఉత్తరప్రదేశ్ టూరిజం నాగార్జునసాగర్ లోని బుద్ధవనం తరహాలో సుమారు 10 ఎకరాలలో బుద్ధుని జీవితాన్ని తెలిపే బుద్ధ థీమ్ పార్క్ పార్కును నిర్మించడానికి ప్రక్రియ ప్రారంభించనున్నది. దీనికై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం టూరిజం ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ ప్రాజెక్టుల కార్పోరేషన్ లిమిటెడ్ కంపెనీకి ఈ బాధ్యతలను అప్పజెప్పింది.ఈ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలేంద్ర సింగ్ ఆధ్వర్యంలో నిపుణుల బృందం బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సూచన మేరకు బుద్ధవనం సందర్శించి బుద్ధ వనములోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దీనిలో భాగంగా బుద్ధ వనంలో బుద్ధ చరిత వనము జాతకవనం ధ్యానవనం,స్తూపవనం మహా స్తూపం,ధ్యాన మందిరము,ఎంట్రన్స్ ప్లాజా మొదలగు విభాగాలను పరిశీలించి వాటి నిర్మాణ శైలిని తెలుసుకున్నారు. అంతకుముందు బుద్ధ వనం చేరుకున్న ఈ నిపుణుల బృందానికి బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు స్వాగతం పలికి బుద్ధవనం శాలువాలతో సత్కరించి మహా స్తూపం లోని బుద్ధ దాతువుల వద్ద బుద్ధ జ్యోతిని వెలిగింప చేశారు.ఈ సందర్భంగా ఉత్తర ప్రదేశ్ టూరిజం తరపున బుద్ధవనం విచ్చేసిన ఉత్తరప్రదేశ్ ప్రాజెక్టుల కార్పొరేషన్ కోఆర్డినేటర్ శైలేందర్ సింగ్ మాట్లాడుతూ సిద్ధార్థుడు మూడు సంవత్సరాల పాటు ఉత్తరప్రదేశ్లోని యమునా నది తీరాన కౌశాంబి ప్రాంతంలో జ్ఞానసిద్ధికై తపస్సు చేశారని, అంత ప్రసిద్ధమైన ప్రదేశంలో బుద్ధిష్టు థీమ్ పార్క్ పది ఎకరాల వైశాల్యంలో మొదటగా ప్రారంభించినట్లుగా తెలిపారు. దీనిలో తెలంగాణ రాష్ట్రంలో నాగార్జునసాగర్ లో ఉన్న బుద్ధమనం ప్రాజెక్టును మోడల్ గా తీసుకొని బుద్ధ చరిత వనం,జాతకవనం,స్థూప వనం,ధ్యానవనం,మహాస్తూపాన్ని,ఎంట్రన్స్ ప్లాజా ను ఆకర్షనీయంగా నిర్మించనున్నట్లుగా తెలిపారు.మొదటగా 80 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించి వచ్చే సంవత్సరం ఏప్రిల్ నెల వరకు పూర్తి చేసి బుద్ధ పూర్ణిమ నాటికి పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.తనతోపాటు ఆర్కిటెక్చర్ రాహుల్,ఇంజనీర్ కళ్యాణ్ చంద్ర,స్తపతి గిరీష్ తివారిలు బుద్ధవనం పరిశీలనకు వచ్చామన్నారు.వీరితోపాటు స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులు కల్పిస్తాం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

నాంపల్లి, ఆగస్టు,19(ప్రజా జ్యోతి)

:ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలు, వసతులను కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం ఆమె నాంపల్లి పిహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి,ఏఎన్సి కేసులు,డ్రగ్స్ తదితర రిజిస్టర్లు తనిఖీ చేశారు.ఆసుపత్రిలో ఈ నెల నిర్వహించిన ప్రసవాల గురించి అడుగగా 2 ప్రసవాలు నిర్వహించినట్టు పిహెచ్సి డాక్టర్ భవాని కలెక్టర్ కు తెలిపారు. రోగులు వారి సహాయకులకు కల్పిస్తున్న ఆరోగ్యవిద్య ,పౌష్టికాహారం,తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పి హెచ్ సి కి సమావేశ మందిరం కావాలని కోరగా 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలో నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తెలంగాణ మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు.పాఠశాలలో పరిశుభ్రత,వంటగది,డైనింగ్ క్లాస్ రూమ్స్ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాసామర్థ్యాలు పరిశీలించారు. పాఠశాలకు కిచెన్ కావాలని కోరగా మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు.కాగా ఈ పాఠశాలకు డైనింగ్ ఇదివరకే మంజూరు చేసిన విషయం తెలిసిందే.చండూరు ఆర్డీవో శ్రీదేవి,పి హెచ్ సి వైద్యురాలు డాక్టర్ భవాని సాగర్, తహసీల్దార్ గూగులోత్ దేవసింగ్, మండల అభివృద్ధి అధికారి శర్మ, మండల విద్యాధికారి మల్లికార్జునరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత




రాజపేట, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)

రాజపేట మండల కేంద్రానికి చెందిన వరిమడ్ల అంజయ్య కు మంజూరి అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు బిరెని నవీన్ కుమార్, నమిల కేదారి గౌడ్ తదితరులు ఉన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరి పట్ల ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అంజయ్య కృతజ్ఞతలు చెప్పారు.

## నానో యూరియా తో భూసారం, పంట దిగుమతి పెరుగుతుంది...! - ఇంచార్జ్ ఏ డి ఏ సైదా నాయక్



మిర్యాలగూడ, ఆగస్టు 19,( ప్రజాజ్యోతి ): నానో యూరియా వినియోగం వలన భూసారం, పంట దిగుబడి అధికంగా పెరుగుతుందని మిర్యాలగూడ ఇన్చార్జ్ ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పరిధిలోని పలు ఎరువుల షాపులను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు నానో యూరియా పై అవగాహన కల్పించారు. గ్రాన్యూలర్ రూపంలో ఉన్న యూరియా కంటే నానో యూరియా వాడటం వలన నత్రజని వినియోగశాతం అధికంగా ఉంటుందని, మొక్క దాన్ని సులభంగా తీసుకొని చీడపీడలను తట్టుకునే స్వభావంతో మొక్కలు ఆరోగ్యంగా ఎదుగుతాయన్నారు. అధిక పిలకలు వచ్చి పైరు ఆరోగ్యంగా పెరిగి అధిక దిగుబడిని ఇస్తుందన్నారు. పైగా మామూలు యూరియాతో పోల్చితే నానో యూరియా వలన తక్కువ ఖర్చు ఉండి రైతుకు పెట్టుబడి తగ్గుతుందన్నారు. నానో యూరియా ను ఇతర పురుగుమందులతోనూ కలిపి పిచికారి చేసుకుంటే అధిక లాభం ఉంటుందని అన్నారు. అపోహలు విడనాడి నానో యూరియాను రైతులు పెద్ద మొత్తంలో వినియోగించాలని కోరారు.

## నార్కట్ పల్లి మండలంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

నార్కట్ పల్లి, ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి): 186 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నార్కట్పల్లి మండల కేంద్రంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు ఘనంగానిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్విన్ మాండ్ దాగురే చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. వెయ్యి మాటలు చెప్పలేని భావాన్ని ఫోటో చెబుతున్నదని, మన మధుర జ్ఞాపకాలను తరాలకి భద్రపరుస్తుందని, పండుగలు, పబ్బాలు, వివాహాలు, వేడుకలు, విహారాలు, విషాదాలు, సాహసాలు, అన్నింటికీ ఫోటో సాక్ష్యంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన గౌరీ దేవి నరసింహ, సోమ వెంకటరెడ్డి, పల్లె తిరుమల్, కొమ్ము గిరి, ముంత వెంకన్న, దంతూరి సతీష్, ఉప్పునూతల శేఖర్, సత్యనారాయణ, వెల్లంల వెంకన్న, నడిగోటి శ్రీనివాస్, అశోక్, కార్తిక, శ్రీమన్నారాయణ, లింగస్వామి, నరేష్, వినోద్, సతీష్ పాల్గొన్నారు.

# ఓట్లు, సంపద దోచుకుంటున్న పాలకులు

ఎడమ కాల్వ కు పూర్తి స్థాయిలో నీరు అందించాలి

యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

-మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ, ఆగస్టు 19,( ప్రజాజ్యోతి ):

దేశంలో ఉన్న సంపద ను కార్పొరేట్లు, ఓట్లను పాలకులు దోచుకుంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. మిర్యాలగూడ సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దేశ సంపదను కొంతమంది దోచుకుంటున్నారని,ఎక్కువ శాతం పేద ప్రజలకు దక్కాల్సిన సంపద కార్పొరేట్లచేతిలోకి వెళ్ళిపోతుందని విమర్శించారు. వీరికి ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయని దీనివల్ల విద్యా,వైద్యం,రాజకీయం కార్పొరేటీకరణ అయిపోయిందని ధ్వజమెత్తారు.దీనికోసం రాజకీయ పార్టీలు అధికారం కోసం పాకులాడుతున్నాయని, అధికారం కోసం దేనికైనా దిగజారిపోతున్నాయని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలో అధికారం కోసం తప్పుడుమార్గాలలో అధికారాలను చేజిక్కించు కుంటుందని అందులో భాగంగా బీహార్లో తమకు ఓటు వేయని 65 లక్షల ఓటర్లను తొలగించారన్నా రు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ సంస్థ లు ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారిపో యాయని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా




వ్యతిరేక విధానాలపై ప్రజలు చైతన్య వంతులు కావాలని కోరారు.ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రజా ఉద్యమాలునిర్వహిస్తామన్నారు. తెలంగాణలో యూరియా కొరత తీవ్రంగా ఉందని రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షతను విడనాడాలని కోరారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలుతీసుకోవాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉందని, ఎడమ కాల్వ కు పూర్తి స్థాయిలో నీరు అందించాలనీ కోరారు. ఎడమ కాలువ ఆయకట్టులో రైతులు సాగునీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా ఎత్తిపోతలకు నీరు అందకపోవడంతో చివరి భూములకు సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పటికీ చివరి భూములకు నీరందడం లేదన్నారు. చివరి భూములకు నీరు అందే విధంగా ఎడమకాలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకుడు నూకల జగదీష్ చంద్ర, జిల్లా నాయకులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, శశిధర్ రెడ్డి, రేమిడల పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ యూరియాను నిలువ చేస్తే కఠిన చర్యలు

చౌటుప్పల్, ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి ) : రైతులు వ్యవసాయానికి ఉపయోగించే సబ్సిడీ యూరియాను నిలువలు చేసి కృత్రిమ కొరతను సృష్టిస్తే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా లైసెన్సులను కూడా రద్దు చేయడం జరుగుతుందని చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. పరిశ్రమలు సబ్సిడీ యూరియాను ఇతర పరిశ్రమలకు తరలించే చర్యలను అరికట్టడం కోసం ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, పరిశ్రమ విభాగంతో కలిపి ఏర్పాటు చేసిన జాయింట్ యాక్షన్ కమిటీ మంగళవారం చౌటుప్పల్ మండలంలోని మా అగ్రి సైన్స్, భారత్ పెస్ట్ కెమ్, ఎస్ అగ్రికేర్, పటిదార్ ఇండస్ట్రీస్ తదితర పురుగు మందులు, ఎరువుల తయారీ పరిశ్రమలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సబ్సిడీ యూరియా నిల్వలను, రికార్డులను పరిశీలించారు. ఎవరైనా అక్రమంగా నిల్వలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం




జరుగుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం రైతులకు సరిపడే యూరియా నిలువలు ఉన్నాయని అధికారులు తెలిపారు. జాయింట్ యాక్షన్ కమిటీ చేసిన ఈ తనిఖీలలో ఎస్సై అజయ్ భార్గవ్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, జిల్లా వ్యవసాయ శాఖ టెక్నికల్ వ్యవసాయాధికారి రాజేష్ చైతన్య, పరిశ్రమల విభాగం సీనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక మంగళ గౌరీ వ్రతాలు



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో మంగళవారం రోజున మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక మంగళ గౌరీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకంయాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూర్ యాదగిరి, సభ్యులు అటిపాముల నాగేష్ , పాండు, చిక్క వెంకటేష్, వనం కృష్ణ, మెరుగు యతి నందం, మహిళా కార్యకర్తలుదునక పద్మావతి, బడుగు బలమని, రెండు జయలక్ష్మి,పొట్టబత్తిని శిరీష, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



వలిగొండ ఆగస్టు 18 ప్రజా జ్యోతి

వలిగొండ పట్టణ కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా చేశారు. షాపులలో నమోదు చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం రిజిస్టర్ లో నమోదు చేసిన గోకారం గ్రామానికి చెందిన భాస్కర్ అనే రైతుతో కలెక్టర్ ఫోన్ లో మాట్లాడుతూ రైతు తీసుకున్న ఎరువుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ జి. దశరథ, మండల వ్యవసాయ అధికారి పి.అంజనీ దేవి, ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)




మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యం, లౌకికత్వం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుదామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పట్ల స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణంలోని జి.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పోచంపల్లి పట్టణ, మండల మరియు బీబీనగర్ మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతుల్లో రెండవ రోజు క్లాసు బోధించడానికి విచ్చేసిన స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ మతోన్మాద ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ పదకొండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల మీద దాడులు చేస్తూ ఇదేమని ప్రశ్నించిన ప్రతి ఒక్కరి పైన నిర్బంధాలను ప్రయోగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను, కార్పెట్ లు బహుకరించిన:- శింగనబోయిన శ్రీశైలం, మునుగొటి గోపాల్



**నార్కట్ పల్లి ,ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి :**

మండలంలోని చౌడంపల్లి మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కీర్తిశేషులు శింగనబోయిన మల్లయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు శింగనబోయిన శివకుమార్ , శ్రీశైలంలు పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్ లను, అదేవిధంగా విద్యార్థులు తరగతి గదిలో కుర్చోవాడానికి 5000 విలువైన రెండు కార్పెట్ లను మునుగోటి గోపాల్ మంగళవారం బహుకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రాథమిక పాఠశాలలో అందుతుందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో సరియమై విద్య ఉండదన్నారు. ఇంకా భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలతరెడ్డి, ఉపాధ్యాయులు భార్గవ్ లు దాతను శాలువాతో ఘనంగా సత్కరించారు. స్పోర్ట్స్ డ్రస్ లను ఇప్పించినందుకు గాను గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు , యువత, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పూర్తిగా సహకరించాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలి


**జిల్లా వైద్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్**

**దామరచర్ల పిహెచ్సి ఆకస్మిక తనిఖీ**

దామరచర్ల, ఆగస్టు 19,( ప్రజాజ్యోతి ): సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా



తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. మందులను స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేసి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరపాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వ్యాధులు విజృంభించే ప్రాంతాలలో పర్యటించి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆర్డిటి కిట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ కేసా రవి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి , పిహెచ్సి డాక్టర్ అడావత్ నాగేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.




# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలి

**ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలి**

**విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మండపాల నిర్వాహకులు ముందే**

**విగ్రహాల కొలతలతో సహా**

**పోలీస్ కు సమాచారం ఇవ్వాలి**

**ప్రతి శాఖ రోడ్ మ్యాప్ తయారు చేసుకోవాలి**

**పర్యావరణహిత మట్టి విగ్రహాలు వాడే విధంగా చూడాలి**

**ఉత్సవాల నిర్వహణ విషయమై ఆర్డీవోలు డిఎస్పీలతో స్థానికంగాసమావేశాలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ఆగస్టు 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ముందుగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మండపాల నిర్వాహకులు ముందే విగ్రహాల కొలతలతో సహా పోలీస్ కు సమాచారం ఇవ్వాలని, ప్రతి శాఖ రోడ్ మ్యాప్ తయారు చేసుకోవాలని, పర్యావరణహిత మట్టి విగ్రహాలు వాడే విధంగా చూడాలని, ఉత్సవాల నిర్వహణ విషయమై ఆర్డీవోలు డిఎస్పీలతో స్థానికంగా సమావేశాలు నిర్వహించాలని, వినాయక విగ్రహాలను నిమర్జనం చేసే చెరువులలో పూడిక తీసి ముందే చెరువుల్లో నీరు ఉండేలా చూసుకోవాలని, పారిశుధ్యం, తాగునీరు తదితర విషయాలను మున్సిపల్ లో కమిషనర్లు, పంచాయతీ అధికారి చూడాలని, బ్లీచింగ్ పౌడర్ ఏర్పాటు, రహదారులకు చిన్నచిన్న గుంతలు పూడ్చడం వంటివాటిపై దృష్టి సారించాలని, శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు నిర్వహించేలా చూడాల్సిందిగా కోరారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రతి విగ్రహాన్ని పోలీసుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మండపాల వద్ద రాత్రి సమయంలో ఒకరు తప్పనిసరిగా ఉండాల్సిన ఉండేలా చూడాలని, పోలీస్ తరపున గట్టి బందోబస్తుతో పాటు, పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతకుముందు శాంతి కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్, ఏ ఏ ఖాన్, నేతిరఘుపతి, సలీం, నాగం వర్షిత్ రెడ్డి, షౌరయ్య, లక్ష్మయ్య తదితరులు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించరేందుకు తమ వంతు సహకారం అందిస్తామని, ఇందుకుగాను నిమజ్జనం చేసే చెరువుల వద్ద ఏర్పాట్లు చేయాలని, మున్సిపాలిటీ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలు, చెరువుల వద్ద విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు క్రేన్లు, జనరేటర్, రోడ్ లపై గుంతలు పూడ్చాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీజ్ ఖాన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఏసిపి మౌనిక, ఆర్డీవో లు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ ,ఇతర అధికారులు, శాంతి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని వైద్యాధికారికి వినతి

**ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి**

**నాంపల్లి, ఆగస్టు,19(ప్రజా జ్యోతి)**

:తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం నాంపల్లి మండలం వైద్యాధికారి డాక్టర్ భవాని సాగర్ కు ఆశల18 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి హాజరై మాట్లాడుతూ ఆశాలకు జూలై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలని, సకాలంలో ఫిక్స్ వేతనం రూ. 18 వేలు, ఇతర పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు నేటికీ జులై నెల పారితోష్ కాలు రాలేదు. నేటికీ పారితోషకాలు రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు అనే ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారు. గతంలో ఉన్నంత అధికారులు ఆశా వర్కర్ల పారితోష్కాలను ప్రతినెల ముగింపు 30వ తేదీ లోపు చెల్లించేవారు. కానీ ఇప్పుడు ఆశా వర్కర్లకు గతంలో చెల్లించినట్లు సకాలంలో రావడం లేదు. దానికి అనుగుణంగా వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ధర్నా చేపట్టినట్టు తెలిపారు. 2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్ నిరవధిక సమ్మె చేశారు.సమ్మె సందర్భంగా ఆనాటి. ఉన్నతాధికారులు, ఆశ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చల్లో ఇచ్చిన అన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికీ అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం ఆశా వాళ్లకు ఇచ్చిన హామీలను పాటు అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశాము. ఇప్పటి వరకు ఆశాల సమస్యలను పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల నాయకులు సునీత, కవిత, మమత,సైదమ్మ,రజిత, అనిత, అంజమ్మ, శంకరమ్మ, భాగ్యమ్మ, జ్యోతి, కౌసల్య, అండాలు, శోభ, అరుణ, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

